www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 13 ఫిబ్రవరి 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్

కోనసీమ

కలెక్టరేట్‌లో పలువురు సిబ్బంది బదిలీ

ప్రజాశక్తి-అమలాపురం

త్వరలో ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన బదిలీల్లో కలెక్టరేట్ పరిపాలన అధికారిగా కృష్ణాజిల్లా మొవ్వ నుంచి తహశీల్దారు సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన కె.కాశీవిశ్వేశ్వర రావు ఏలూరు కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బదిలీపై వెళ్లారు. మొగిలి వెంకటేశ్వర్లు డిఆర్ఒగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు బాపట్ల జిల్లా బదిలీపై వెళ్లారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటేశ్వర్లు

తామరపల్లిలో తాగునీటి కష్టాలు

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

అసలే రానున్నది వేసవికాలం తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో తమ గ్రామానికి మంచినీళ్లు సక్రమంగా అందకపోవడంతో కె.గంగవరం మండలం తామరపల్లి గ్రామస్తులు తాగునీటి కోసం కటకటలాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తామరపల్లి గ్రామంలో 1500 మంది జనాభా ఉన్నారు. గ్రామంలో 2001లో నిర్మించిన మంచినీటి ట్యాంకు శిథిలం కావడంతో నీటి సరఫరా అంతంత మాత్రంగానే ఉంది. ఈ నేపథ్యంలో కుందూరు కేంద్రంగా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఒక మంచినీటి పథకానికి రూపకల్పన చేశారు. కుందూరు నుంచి గంగవరం, తామరపల్లి, కొత్తకోట, సుందరపల్లి, ఊడుమూడి గ్రామాలకు మంచినీటి సరఫరా కోసం ట్యాంకులను నిర్మించారు. దీనిలో భాగంగా తామరపల్లి గ్రామానికి 40 వేల లీటర్ల కెపాసిటీతో ట్యాంక్ నిర్మించారు. 2011లో నిర్మించిన ట్యాంకు అప్పటి జనాభా వెయ్యి మంది కావడంతో మంచినీరు సరిపోయేది. ప్రస్తుతం గ్రామ జనాభా 1500కు పెరిగింది. దీంతో ఆ నీటి ట్యాంకు సరఫరా గ్రామస్తులకు అందకపోవడంతో మంచినీటి సమస్య ఉత్పన్నమైంది. దీనికి తోడు కుందూరు ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి వచ్చే మంచినీరు ఉదయం అరగంట మాత్రమే రావడంతో మిగిలిన రోజంతా గ్రామస్తులు మంచినీటి కోసం అల్లాడుతున్నారు. చాలీచాలని పైపులైన్లతో కేవలం అరగంట మాత్రమే నీళ్ల ఇవ్వడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న ప్రాంతాలకు ఇంకా వాటర్ టాప్ కూడా వేయకపోవడంతో గ్రామస్తులు మంచినీటి కోసం పలు వాటర్ ప్లాంట్లకు మంచినీరు కొనుగోలు చేసేందుకు క్యూ కడుతున్నారు. గ్రామస్తులకు ఉదయం సాయంత్రం మంచినీటిని సరఫరా చేయాలని ధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇపుడే ఇలా ఉంటే వచ్చే వేసవిలో పరిస్థితి ఏమిటని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం ఉన్న 40 వేల లీటర్ల నీటి ట్యాంక్

పని చేయని పాత వాటర్ ట్యాంక్

అధికారులు పట్టించుకోవడం లేదు

గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేదు. ప్రతిరోజు ఉదయం కేవలం అరగంట మాత్రమే మంచినీరు సరఫరా అవుతోంది. గ్రామస్తులంతా తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. గతంలో చాలా వీధులకు మంచినీటి కుళాయిలు కూడా నిర్మించలేదు. ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంక్ కెపాసిటీ సరిపోవటం లేదు. వేరే వాటర్ ట్యాంక్ నిర్మించాలని, రెండు పూటలా తాగునీరు సరఫరా అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- తోకల మంగాదేవి, సర్పంచ్, తామరపల్లి.

మోటార్లతో నీరు తోడడం అరికట్టాలి

తామరపల్లి గ్రామంలో మోటార్లను ఉపయోగించి తాగునీటిని అధిక శాతం ట్యాంకులకు తోడుకుంటున్నారు. దీంతో తాగునీటి సమస్య ఉత్పన్నమవుతోంది. గ్రామానికి 60,000 లీటర్ల తాగునీరు అవసరం కాగా ప్రస్తుతం 40 వేల లీటర్ల ట్యాంక్ మాత్రమే ఉంది. పాత ట్యాంక్‌ను రిపేరు చేసి ఉపయోగించుకుంటే కొంతవరకు సమస్య పరిష్కారం అవుతుంది. నాలుగు గ్రామాలకు నీరు పంపించడంలో కొంత సమస్య ఉంది. త్వరలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాము.

- రామకృష్ణ, ఎఇ ఆర్‌డబ్ల్యుఎస్.

గురుకులంలో 52 మందికి అస్వస్థత

పాఠశాలలో ఫుడ్ పాయిజన్
పలువురు ఆసుపత్రికి తరలింపు
మెడికల్ క్యాంప్ ఏర్పాటు

ద్రాక్షారామలోని గురుకుల పాఠశాల

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ సమీపంలోని ఆదివారపుపేటలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం ఫుడ్ పాయిజన్ జరిగి 52 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో డిహైడ్రేషన్‌కు గురైన ఎనిమిది మంది విద్యార్థులను రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి తరలించారు. ఆదివారం చికెన్ ఇతర పదార్థాలు తీసుకున్న విద్యార్థులకు రాత్రి నుంచి విరేచనాలు, వాంతులు అవడంతో అప్రమత్తమైన ప్రిన్సిపల్ ఎన్‌వి.నాగేశ్వరరావు వైద్య సహాయం అందజేశారు. ఎనిమిది మందిని 108లో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు బర్ల ధనుష్, కుంచే రామచరణ్, కె.ప్రసాద్, కె.జాయ్, రెడ్డి సురేంద్ర, గుర్రాల కార్తీక్, చిట్టూరి సత్య ప్రసాద్, సింగలూరు దినేష్ చికిత్స పొందుతున్న వారిలో ఉన్నారు. సుమారు 500 మంది విద్యార్థులు ఉన్న గురుకుల పాఠశాలలో 52 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురైన విషయం స్థానిక ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన డిఎంహెచ్ఒను పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. నలుగురు వైద్యులతో పాఠశాలలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. పలువురు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి వెళ్లి తమ పిల్లల ఆరోగ్యంపై ఆరా తీశారు.

పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

భోజనశాల ఎదురుగా అపరిశుభ్ర వాతావరణం

ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్లలో 52 మంది విద్యార్థులకు అనారోగ్యానికి గురైన సంఘటనలో ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ మణికంఠ, డాక్టర్ సందీప్, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ ప్రశాంతి వివరించారు. ఆదివారం ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్నామని, వీరిలో డిహైడ్రేషన్‌కు గురైన ఎనిమిది మందిని ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. వారు వివరించారు. వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు.

మినరల్ వాటర్ అందజేస్తున్నాం

విద్యార్థులకు ప్రస్తుతం బయట నుండి మినరల్ వాటర్ తీసుకువచ్చి అందజేస్తున్నామని, కలెక్టర్ ఆదేశాల మేరకు వాటర్ ట్యాంక్ క్లీనింగ్ పరిశుభ్రతపై దృష్టి సారించామని కళాశాల ప్రిన్సిపల్ ఎన్‌వి.నాగేశ్వరరావు తెలిపారు. ఫుడ్ పాయిజన్‌కుకు కారణాలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

నాణ్యతలేని సరుకులు, అపరిశుభ్రత

అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సహాఫలవుతున్న వస్తువుల్లో నాణ్యతా లోపం ఉండవచ్చునని స్థానిక వైద్యులు తెలియజేస్తున్నారు. విద్యార్థుల భోజన శాలకు ఎదురుగా తీవ్ర అపరిశుభ్రత నెలకొని ఉంది. వీటితో పాటుగా హాస్టల్ ప్రక్కన నిత్యం పరోటాలు, పాన్ మసాలా వంటి చాక్లెట్లు విద్యార్థులకు లభించడం కూడా విద్యార్థులు అనారోగ్యానికి గురవడానికి కారణంగా తెలుస్తోంది. వీటన్నిటిపైన చర్యలు తీసుకుని విద్యార్థుల ఆరోగ్యానికి హాని లేకుండా చూడాలని విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులు కోరుతున్నారు.

స్పందనలో సమస్యలకు సంపూర్ణ పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

జగనన్నకు చెబుదాం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాల్లో అందిన వినతులను అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్‌లో కలెక్టర్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాలను జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్ను శుక్లా, జెసి ఎస్.నుపూర్ అజయ్, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మండల స్థాయి నుంచి వచ్చిన సమస్యలపై సంబంధిత తహశీల్దార్లు, ఎంపిడిఒలతో వర్చువల్ విధానంలో సంప్రదించి అర్జీదారులకు తగు పరిష్కార మార్గాలు చూపారు. సిపిఒ వెంకటేశ్వర్లు, డిపిఒ కృష్ణకుమారి, ఎస్.మధుసూదన్, పికెపి. ప్రసాద్, డిఎం హెచ్ఒ డాక్టర్ ఎం.దుర్గారావు దొర, డాక్టర్ శంకర్రావు, కె.భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ శుక్లా

బౌద్ధ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

విశాఖపట్నంలో ఈ నెల 25 నుండి జరిగే 11వ బౌద్ధ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాంబాబు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చెలికాని రామారావు స్మారక భవనంలో సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ ధార్మిక భావనలో బుద్ధుని బోధలు అత్యున్నతమైనవని, బౌద్ధ వైభవాన్ని పునరుద్ధరించాలన్న ధ్యేయంతో మహా సమ్మేళనాలను జరుపుతున్నామని తెలిపారు. బిఎస్ఐ న్యాయ సలహాదారుడు కె.భరత్ కుమార్ మాట్లాడుతూ బౌద్ధం, ప్రజ్ఞ, కరుణ, సమతలను బోధిస్తుందన్నారు. ఈ మూడు సిద్ధాంతాలు నేటి ప్రపంచానికి అత్యవసరమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తెలిపారన్నారు. అనంతరం బౌద్ధ సమ్మేళన కరపత్రాన్ని, భారతదేశ జాతీయ చిహ్నాలు, బౌద్ధం అనే క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీ మోహన వెంకటరమణ, కార్యదర్శి వాడ్రేవు సాయిప్రసాద్, ఉపాధ్యక్షుడు పి.సత్యనారాయణ, యడ్ల కుటుంబరావు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బుద్ధిస్టు సొసైటీ సభ్యులు

జిఒ కాపీలను దహనం చేస్తున్న ఉపాధ్యాయులు

డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రతుల దహనం

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అప్రెంటిస్ విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జిఒ కాపీలను దహనం చేశారు. ఉపాధ్యాయ రంగంలో సమస్యలను పరిష్కరించకపోగా, కొత్త సమస్యలను కావాలని సృష్టిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ, నిరుద్యోగ యువకులను మోసం చేసే విధంగా ముందుకు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు పి.మురుగేశ్వరరావు, పెన్నాడ శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, బిఎన్.వెంకటేశ్వరరావు, సత్తార్, రేణుక, ప్రసాద్, తోరం బాలాజీ, ఈశ్వరరావు, కెడివి.సత్యనారాయణ, గణేశ్ కుమార్ పాల్గొన్నారు.

తప్పుల తడకగా ఓటర్ లిస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముద్రించిన ఓటర్ లిస్ట్ తప్పులు తడకగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట శ్రీనివాసరావు తెలిపారు. కె.గంగవరం మండలంలో పామర్రు గ్రామంలో ఒకే డోర్ నెంబర్‌లో భార్యాభర్తలు నివసిస్తుండగా వారిని వేరు వేరు డోర్ నెంబర్లలో నమోదు చేసి ముద్రించారని ఆయన వివరించారు. తప్పుల తడకగా తయారు చేసిన ఓటర్ లిస్టుపై తప్పులను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన కరువైందని, దీనిపై కాంగ్రెస్ పార్టీ తరఫున ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటర్ లిస్ట్ తయారు చేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని రీ వెరిఫికేషన్ చేయాలని ఆయన కోరారు.

టిడ్కో ఇళ్లు అప్పగించకుండానే వడ్డీలా..

ప్రజాశక్తి-మండపేట

టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు అప్పగించకుండానే బ్యాంకు వడ్డీ ఎందుకు కట్టాలని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద వడ్డీ కట్టాలంటూ బ్యాంకు నోటీసులు వచ్చిన లబ్ధిదారులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో లబ్ధిదారులు ఫ్లాట్లు స్వాధీనం చేసుకునే వరకు వడ్డీ కట్టక్కరలేదని ఎంఎల్‌సి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. గత ఏడు సంవత్సరాల క్రితం ఫ్లాట్ల కోసం రూ.లక్ష చెల్లించినప్పటికీ నేటికీ ఇళ్లు అప్పగించకుండా లబ్ధిదారులను ముప్పతిప్పలు పెడుతున్నారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో మొదటి ఫేజ్‌లో 4,064 ఇళ్లు 95 శాతం పూర్తి చేసామని మిగిలిన 5 శాతం పనులు ఐదేళ్లు కావస్తున్నా నేటికీ పూర్తి చెయ్యలేక పోవడం దారుణమన్నారు. ఈ టిడ్కో ఫ్లాట్లు తనఖా పెట్టి రూ.కోట్లలో బ్యాంకుల నుండి తీసుకున్న ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. ఈ డబ్బంతా ఎవరి జేబులోకి పోయిందని ప్రశ్నించారు. టిడ్కో ఫ్లాట్లకు పార్టీ రంగులు వేసుకోవడంలో చూపిన శ్రద్ధ పనులు పూర్తి చేయడంలో లేదన్నారు. కమిషనర్ ఇచ్చిన హామీ మేరకు మిగిలిన ఫ్లాట్లను వారం రోజుల్లో అప్పగించి బ్యాంకు రుణాల వడ్డీ ప్రభుత్వమే భరించాలని లేదా మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేళ్ల నుంచి ఇల్లు ఇవ్వకుండా తిప్పుతున్నారని, వడ్డీలు కట్టాలని బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయని వడ్డీలు కట్టలేమని వాటిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో కలిసి టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబులు, టిడిపి నాయకులు గుండు వీరతాత రాజు, కొవ్వాడ అప్పన్నబాబు, కౌన్సిలర్ యరమాటి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల, టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఈ నెల 16న జరగనున్న దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. దీనిపై రామచంద్రపురం మండలంలోని భీమక్రోసుపాలెంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిషాన్ మోర్చా వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. కరపత్రాలను పంపిణీ చేశారు. రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జె.సత్తిబాబు మాట్లాడుతూ దేశంలోని మోడీ, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వాలు రైతాంగంపైన, కార్మికులపైన, పేద ప్రజలపైన మోయ లేని భారం మోపుతూ వాళ్ళ హక్కులను కాల రాస్తున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా కార్మిక కర్షక ప్రజాసంఘాలు పోరాడుతూనే ఉన్నాయన్నారు. ఆందోళన సందర్భంగా ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. దీనికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మెను గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో అన్నం నాగు, విప్పర్తి సుబ్బలక్ష్మి, పలివెల సుబ్బమ్మ, బొమ్మిడి వెంకట్రావు, విప్పర్తి రాముడు, వై.పాపమ్మ, తాడి మంగ, వి.సూరమ్మ, పువ్వుల సాహెబ్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో ఆమోదించిన కొన్ని పనులు వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందంటూ టిడిపి నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ మండలంలోని వెలగతోడు గ్రామంలో మాంటిక్లేర్ కాలువలో పూడిక పేరుకుపోయి సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జేగురుపాడు గ్రామం నుంచి మెర్నిపాడు వచ్చే పంటబోదె మూసివేయడంతో సాగునీరు అందడం లేదని అంతేకాక గ్రామ పంచాయతీకి ఆదాయ వనరుగా ఉన్న చెరువుకు ఈ పంటబోది ద్వారా నీరు రావలసి ఉందని నీరు రాకపోవడంతో పంచాయతీ ఆదాయం కోల్పోయిందని ఈ విషయంపై గత సమావేశాల్లో అనేక మార్లు చెప్పినప్పటికీ అధికారులు పట్టించు కోవడంలేదన్నారు. ఇప్పటికైనా పంటపొలాలకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ద్వారపూడి-తాపేశ్వరం రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలి వేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు అన్నారు. ప్రజా ప్రతినిధులు, తహశీల్దారు సురేష్ బాబు, ఇఒపిఆర్‌డి ఐదం రాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడతున్న ఎంపిపి వాసు

కమ్యూనిటీహాలు పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం గ్రామంలో దళిత కమ్యూనిటీ హాలు గ్రావెల్ మెరక పనులను ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తిచేయాలన్నారు. ఈయన వెంట ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు బూర చిన్న, దాసరి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

అన్న దాన ట్రస్ట్‌కు రూ.50 వేల విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రెండు కుటుంబాలకు చెందిన వారు రూ.50 వేల విరాళం అందజేశారు. హైదరాబాద్ వాసులు కడలి కృష్ణమూర్తి, కాళికాదేవి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తెలు పోలే వెంకట లక్ష్మి, కుడుపూడి సునీత, గుబ్బల విజయలక్ష్మి, పితాని రజిని అన్నదానం నిమిత్తం రూ.50,232 విరాళం అందించారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ పాల్గొన్నారు.

జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పాటు

ప్రజాశక్తి-కొత్తపేట

మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు సోమవారం జర్నలిస్టు అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షునిగా నెల్లి గోపీనాథ్, ప్రధాన కార్యదర్శిగా నామాల వెంకటేశ్వరరావు, 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. జర్నలిస్టులు ప్రలోభాలకు లొంగకుండా ప్రజలకు సేవ చేసే గుణాన్ని కలిగి ఉండాలని అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు తెలిపారు.

కార్టూ'నిజం'

'సారు' చిత్ర.. విచిత్రాల ముందు తమరు చేసే విచిత్రాలేం ఆనడం లేదయ్యా..!!

సాయం అందిస్తున్న స్కూల్ అధినేత మురార్జీ, తదితరులు

విద్యార్థిని చికిత్సకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మామిడికుదురు

నగరంలోని ఎడ్యుకేర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 8వ తరగతి విద్యార్థిని బళ్ల రామయోచన వైద్య కోసం స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు కలిసి సోమవారం భారీ మొత్తం సాయంగా అందించారు. రామయోజన రెండు కిడ్నీలూ ఫెయిల్ అయ్యాయని వైద్యులు సూచించారు. దీంతో విద్యార్థిని కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. రెండు కిడ్నీల మార్పిడికి రూ.15 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. విద్యా సంస్థల అధినేత కె.మురార్జీ, డైరెక్టర్ కె.సత్యవాణి, ప్రిన్సిపల్ భాస్కర శ్రీను, ఉపాధ్యాయ బృందం, సహ విద్యార్థులు కలిసి రూ.10 లక్షలు సేకరించారు. ఈ మొత్తాన్ని సోమవారం ఎంఇఒలు లక్ష్మీనారాయణ, మోకా వెంకన్నబాబు సమక్షంలో తల్లిదండ్రులకు అందజేశారు.



నారా లోకేష్‌ను కలిసిన నాగేశ్వరరావు

నారా లోకేష్‌ను కలిసిన యాట్ల

ప్రజాశక్తి-రామచంద్రపురం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మైనార్టీ బిసి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ఆదివారం జరిగిన శంఖారావం సభ సందర్భంగా ఆయనతో మాట్లాడినట్లు యాట్ల తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 95,000కు పైగా బిసిల ఓట్లు ఉన్నాయని. వాటిలో మైనార్టీ బిసిల ఓటు బ్యాంకు 49,000 ఉందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరానని తెలిపారు.

రోడ్ల ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి -మామిడికుదురు

వైసిపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రోడ్ల ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని ఎంపిపి కుసుమ వనజకుమారి అన్నారు. మాకనపాలెం వంతెన నుంచి ఆదుర్రు ఆర్ అండ్ బి రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఎంపిపి వనజకుమారి, జెడ్‌పిటిసి కె.అంజిబాబు సోమవారం భూమి పూజ చేశారు. ఈ రోడ్డును పిఆర్‌ఆర్ ప్లెయిన్ నిధుల నుంచి రూ.కోటీ 5 లక్షలతో ఆధునికీకరిస్తున్నట్టు తెలిపారు. పాఠశాల నూతన భవన నిర్మాణానికి కలెక్టర్ హిమాన్ను శుక్లా సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.12 లక్షలు మంజూరు చేశాని,తెలిపారు. సర్పంచ్ మద్దాల బాబూరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వలవల పెదబాబు, మాజీ సర్పంచ్ నేల ప్రభుదాసు, మద్దాల ప్రభాకర్, భూపతి దామోదరరావు, కె.శ్రీనివాసరావు, సిహెచ్.రామకృష్ణ, పిఆర్ ఎఇ చిన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

నేరాలు ఘోరాలు

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - చాగల్లు

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు అందిందని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. చాగల్లుకు చెందిన మాస మేరీ(30), కుమారుడు నవనీత్‌కుమార్ ఆదివారం నుంచి కనిపించట్లేదని మేరీ భర్త మాస వెంకటేశ్వర్లు సోమవారం ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

రైల్వేట్రాక్‌పై గుర్తు తెలీని మృతదేహం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని గూడపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని రైల్వే పోలీసులు సోమవారం గుర్తించారు. ట్రాక్ మాన్ బి.గంగాధర్ ఇచ్చిన సమాచారంతో రైల్వే ఎస్ఎస్‌పి అనంతలక్ష్మి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ బి.లోవరాజు సంఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. మృతుడు నలుపు రంగు షార్టు ధరించి ఉన్నాడని, సుమారు 40 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు మృతుని బంధువులు ఉంటే సామర్లకోట రైల్వే పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మెడల్స్ అందుకుంటున్న విజేతలు

కరాటేలో సిద్ధార్థ స్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఆలమూరు సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు పలు విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కోచ్ టి.వెంకటలక్ష్మి తెలిపారు. వైట్ బెల్ట్ ఎ విభాగంలో గెద్దాడ జాయ్ కిరణ్ గోల్డ్ మెడల్, బి విభాగంలో నాగ వెంకట అఖిల్ సిల్వర్ మెడల్, జూనియర్స్ బాలికల విభాగంలో కట్టా అనుశ్రీ కార్తీక్ గోల్డ్ మెడల్ సాధించాఉ. సీనియర్స్ గ్రీన్ బెల్ట్ ఏ విభాగంలో జి.వీరబాబు గోల్డ్ మెడల్, సబ్ జూనియర్ గ్రీన్ బెల్ట్ సి విభాగంలో బుంగ అశ్విన్ గోల్డ్ మోడల్ సాధించినట్లు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను స్కూల్ అధినేత కె.ముల్లారావు, గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు, ప్రిన్సిపల్ ప్రమోద్ లాల్, తదితరులు అభినందించారు.

రైల్వేలైన్ నిర్మాణ పనులపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ నిర్మాణపు పనులపై కోనసీమ జెఎసి సోమవారం అమలాపురం జెఎసి కార్యాలయంలో ఛైర్మెన్ వి.దివాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిపల్లి గౌతమి నది వద్ద గడ్డర్స్ నిర్మాణపు పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై విజయవాడ సౌత్ సెంట్రల్ కార్యాలయానికి ఫోన్ చేసి కన్వీనర్ బండారు రామ మోహన్‌రావు ఆరా తీశారు. గడ్డర్స్‌కు సంబంధించిన బ్లూప్రింట్ రూపొందిస్తారని తెలిపారు. పేపర్ వర్క్ పూర్తవగానే సంబంధిత నిర్మాణ సంస్థ పనులు ప్రారంభిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇటీవల రూ.50 కోట్లు మంజూరు చేయడమే కాక భూసేకరణకు చొరవ తీసుకున్నందుకు సిఎం వైఎస్.జగన్, సజ్జల రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ మంత్రిప్రగడ వేణుగోపాల్, కరాటం ప్రవీణ్, రంకిరెడ్డి కాశీ, డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి, నంద్యాల నాయుడు, ఎస్.శ్యామ్‌సన్, టి.సుందర రామయ్య, కరాటం సూరి బాబు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు 500 రోజులు

ప్రజాశక్తి-అమలాపురం

లోకసభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి తనయుడు హరీష్ మాధుర్ అమలాపురంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సోమవారం నాటికి 500 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహించారు. 500 రోజులుగా స్వచ్ఛందంగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్న టిడిపి అమలాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి మాధుర్‌ను పలువురు అభినందించారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి డిఎంఆర్.శేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

ప్రజాశక్తి-రామచంద్రపురం

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రామచంద్రపురం పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ స్థానిక పోలీస్‌లతో కలిసి సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి డి.రామకృష్ణ, సిఐ దొరరాజు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శాంతిభద్రతలు పరిరక్షణకు, సామాన్యులు నిర్భయంగా ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రత్యేక బలగాల అవగాహన కోసం కవాతు నిర్వహించినట్లు చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ బాబు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహశీల్దార్

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం తహసీల్దార్ డిఎల్ ప్రమద్వర పరిశీలించారు. మడుపల్లి, చింతనలంక, వెలువలపల్లి, అయినవిల్లి గ్రామాల్లో ఆమె పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మరుగుదొడ్ల సదుపాయం, వికలాంగులకు ర్యాంపులు, తదితర సదుపాయాలు సక్రమంగా ఉన్నదీ, లేనిది పరిశీలించి రెవెన్యూ అధికారులకు సూచనలిచ్చారు. డిటి పి.అశోక్ ప్రసాద్, విఆర్‌ఒలు రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

యానాం వార్తలు

అభివృద్ధి పనులకు ఎంఎల్‌ఎ భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సోమవారం శ్రీకారం చుట్టారు. ప్రజా పనుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సావిత్రి నగర్ న్యూ కాలనీలో సుమారు రూ.30.72 లక్షలతో మంచినీటి పైపులైన్‌కు, రూ.39.52 లక్షలతో ప్రభుత్వ మినీ సివిల్ స్టేషన్లో మరమ్మతులు, రూ.27.75 లక్షలతో బెజవాడ గార్డెన్‌లో సిసి రోడ్, రూ.23.47 లక్షలతో సిసి రోడ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, పిడబ్ల్యూడి ఎఇ కాళ్ల నాగరాజు, భాస్కర్, కాంట్రాక్టర్స్, ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

అదనపు హై టెన్షన్ వైర్లు మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఎఇ లంక కృష్ణారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. యానాం నియోజవర్గంలోని అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, కావున వినియోగదారులు సంస్థకు సహకరించాలని కోరారు.

ఘనంగా వీరభద్రుని సంబరం

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట గ్రామంలో 47వ వీరభద్ర స్వామి మహోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వీరభద్రుని విభూది పళ్ళను నెత్తి మీద పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు. వందల మంది మహిళలు భక్తిశ్రద్ధలతో ఈపూజలో పాల్గొన్నారు. ముందుగా ఉదయం భక్తులందరూ గౌతమి నది స్నానం ఆచరించి జమ్మి పూజ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వీర ముట్టులచే వీరనాట్యం, అనంతరం ఉపవాస దీక్షలో పాల్గొన్న భక్తులు రాత్రి 12 గంటల సమయంలో అగ్నిగుండం తొక్కారు.

రేడియం స్టిక్కర్లతో బోర్డులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - యానాం

యానాం నుంచి దరియాలతిప్ప వెళ్లే రోడ్డు రోడ్డు మార్గంలో మలుపుల వద్ద రేడియం పెయింటింగ్‌తో కూడిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని దరియాలతిప్ప విలేజ్ హెడ్ మేన్స్ ఆర్గనైజేషన్ సభ్యులు కోరారు. ఎస్‌పి రాజశేఖరన్‌ను సోమవారం వారు కలిసి ఈమేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరియాలతిప్ప రోడ్లో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇసుక కాలువ సమీపంలో తాడిచెట్టు ప్రమాదకరంగా ఉందని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి తాగిన సీసాలను పగలగొడుతున్నారని వివరించారు. స్పీడ్ బ్రేకర్లు వేయాలని, హైస్కూల్ వద్ద కానిస్టేబుల్‌ను బందోబస్తుగా నియమించాలని కరారు.ఈ కార్యక్రమంలో సబ్బతి శ్రీనివాసరావు, కమిడి బాలయోగి, గిడ్ల వెంకన్న పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న నాయకులు

ఘనంగా వెంకటేశ్వరరావు పుట్టిన రోజు

ప్రజాశక్తి - అంబాజీపేట

టిడిపి సీనియర్ నాయకులు, ఎన్‌టిఆర్ అభిమాని చెల్లుబోయిన వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు మానేపల్లిలో సోమవారం టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోగి రమేష్, కొల్లి బాలరాజు, బోళ్ల కుమారస్వామి, బి.రవిబాబు, వి.రాంబాబు, కుడుపూడి సత్యనారాయణ, కుక్కల గోపీకష్ణ, చెల్లుబోయిన సూర్యనారాయణ, పిచ్చుక శ్రీను తెలిపారు.

శివారు ప్రాంతాలకు తాగునీరు అందజేత

ప్రజాశక్తి-కాట్రేనికోన

తీర ప్రాంత మత్స్యకార గ్రామాలైన శివారు ప్రాంతాలకు తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పల్లం గ్రామంలో సిఎస్ఆర్ నిధులు రూ.4.5 కోట్లతో నిర్మించిన పిడబ్ల్యూఎస్ మంచినీటి ప్రాజెక్టును ఎంఎలఎ పొన్నాడ ప్రారంభించారు. రూ.33 లక్షలతో సిర్రయానాంలో నిర్మించిన ఒహెచ్ఆర్ ట్యాంకును, గచ్చకాయలపోర, నాగపట్నం గ్రామంలో రూ.41 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఒహెచ్ఆర్ వాటర్ ట్యాంకులను ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ తాగేందుకు నీటి కొరత లేకుండా చేయడమే లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా ప్రతి గ్రామానికీ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఒహెచ్ఆర్ వాటర్ ట్యాంకులను నిర్మించామని చెప్పారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటింటికీ తాగునీటి కొళాయిలు ద్వారా నీరు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మారావు, జెడ్‌పిటిసి నేల కిషోర్ కుమార్, సర్పంచులు మల్లాడి వీర బాబ్జి, ఓలేటి వెంకటలక్ష్మి, గంటి వెంకట సుధాకర్, వైసిపి మండల కన్వీనర్ నల్లా నరసింహామూర్తి, నాతి సత్యనారాయణ, సంసాని నాగేశ్వరరావు, ఏడిద సుబ్బు, అధికారులు స్వామి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మామిడికుదురులో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు-2సచివాలయ పరిధిలో బిసి సామాజిక భవనంలో నగరం పిహెచ్‌సి వైద్యాధికారి కెజె.ప్రశాంత్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. 200 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందచేశారు. బాలింతలు, గర్భిణులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని ప్రశాంత్ అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.శ్రీనివాస్, ఎఎన్ఎంలు కె.దుర్గాదేవి, ఎం.జయకుమారి, రోషిణి దయానా, ఎస్‌వి.సత్యనారాయణ, ఫైలట్ జీవన్ సేవలందించారు.

వైద్య సేవలిస్తున్న డాక్టర్ ప్రశాంత్

సమావేశంలో మాట్లాడుతున్న జెసి నుపుర్ అజయ్, ఉన్నతాధికారులు

పదో తరగతి పరీక్షలపై జెసి సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ ఆదేశించారు. సోమవారం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కమిటీ సమావేశం జెసి అధ్యక్షతన కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కోనసీమ జిల్లావ్యాప్తంగా 112 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి 10,871 మంది బాలురు, 10,242 మంది బాలికలు మొత్తం 21,113 మంది ప్రైవేటు, రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత కోసం 24 పోలీస్ స్టేషన్లను కేటాంచామని చెప్పారు. స్థానిక బాలికల బాలుర ఉన్నత పాఠశాలలను పరీక్షల స్పాట్ వాల్యూషన్ కేంద్రాలుగా ఎంపిక చేసినట్టు చెప్పారు. 112 పరీక్షా కేంద్రాల వద్ద ఫర్నిచర్‌ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ శాఖ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి ప్రశ్నావళి జవాబు పత్రాలు రవాణాలో సెక్యూరిటీగా ఉండడం తోపాటుగా శాంతిభద్రతలను పరిరక్షించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లను స్క్వాడ్ సిబ్బందిని విద్యాశాఖ అధికారులు నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎడ్మిన్ ఎస్‌పి ఎస్.ఖాదర్ బాషా, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, విద్యాశాఖ ఎడి ఎం.సురేష్, ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ బి.హనుమంతరావు, డిటిఒ అశోక్ ప్రతాప్ రావు, కలెక్టరేట్ ఎఒ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

విజేతలతో స్కూల్ ప్రిన్సిపల్ ఎలిజబెత్ రాణి

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-కాట్రేనికోన

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని బేతని స్కూల్ ప్రిన్సిపల్ ఎలిజిబెత్ రాణి పేర్కొన్నారు. అమలాపురంలో జరిగిన 4వ స్టేట్ కరాటే కాంపిటీషన్‌లో బేతని ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం మెడల్స్ సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. స్కూల్ మేనేజర్ దేసిమణి, సిస్టర్ అరుణ, సర్వేశ్వరరావు, స్కూల్ టీచర్స్ అభినందించారు. బెతని స్కూల్ కరాటే మాస్టర్ రారాజుకు శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్లో విద్యతోపాటు కరాటేలో కూడా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని చెప్పారు.

అభివృద్ధిపై ఎంఎల్‌సి తోటకు సవాల్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని టేకి, మాచర, కోరుమిల్లి, నాగుల చెరువు, వాకతిప్ప, అద్దంకివారిలంక, గ్రామాల్లో వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఏమి అభివృద్ధి జరిగిందో చెప్పాలని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులుకు ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు సవాల్ విసిరారు. సోమవారం మండలంలోని టేకిలో టిడిపి గ్రామ అధ్యక్షుడు మేడిశెట్టి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కబుర్లు చెప్పడం, దోచుకోవడం, కుల రాజకీయం చేయడం తప్ప ఆయనకేమీ అక్కర్లేదని విమర్శించారు. ఈ 6 గ్రామాల్లో చేసిన అభివృద్ధిపై ఫ్లెక్సీ రూపంలో లేదా ప్రెస్ ద్వారా వివరాలు విడుదల చేయాలని సూచించారు. ఈ ఐదేళ్ల కాలంలో ఆరు గ్రామాల్లో ఆయన కంటే తాను తక్కువ అభివృద్ధి చేసి ఉంటే ఎన్నికల్లో పోటీ చేయబోనని ఎంఎల్ఎ వేగుళ్ల స్పష్టం చేశారు. అనంతరం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీలో కార్యక్రమంలో ఆయన గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ప్రసాద్, గుడాల జయబాబు, కొప్పిశెట్టి వాసు, కాదా వెంకట రాంబాబు, వాసంశెట్టి సత్యనారాయణ, కుక్కల రామారావు, చింతపల్లి రామకృష్ణ, మేడిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

'పది'లో ప్రథమ స్థానంలో నిలపాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పదో తరగతి పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులంతా రివిజన్ టెస్టులు నిర్వహించాలని డిఇఒ ఎం.కమలకుమారి అన్నారు. ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని డిఇఒ కార్యాలయంలో డిసిఇబి సెక్రటరీ బి.హనుమంతరావు సారథ్యంలో రూపొందించిన సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్స్ తయారు చేసిన ఆడియో క్లిప్పింగ్‌లను డిఇఒ సోమవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను ఆకట్టుకునే విధంగా రుపొందించిన ఈ ఆడియో క్లిప్పింగ్ పాఠాలు విద్యార్థులను ఆకట్టుకోవడమే కాక ఉత్తమ ఫలితాల సాధనకు దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రివిజన్ టెస్ట్ ఆడియో క్లిప్పింగ్ రూపకల్పనకు కృషి చేసిన ఆయా సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ ప్రభాకర్ (తెలుగు) జగపతి (ఇంగ్లీష్) బాషా (హిందీ) అవధాని (గణితం) నరసింహారావు (ఫిజికల్ సైన్స్) భాస్కర రావు (నేచురల్ సైన్స్) కృష్ణా రెడ్డి(సోషల్)ని అభినందించారు. విద్యార్థులు వీటిని అందిపుచ్చుకుని ఉత్తమ పలితాలు సాధించాలని కోరారు.


ఆడియో క్లిప్స్ విడుదల చేస్తున్న డిఇఒ కమలకుమారి

ప్రైవేటు ఎలక్షన్‌కు సిద్ధం : ఎంఎల్‌ఎ వేగుళ్ల

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని కేశవరంలో ఎంఎల్‌సి తోట చాలెంజ్ చేసిన ప్రయివేట్ ఎలక్షన్‌కు తాను సిద్ధమని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు చెప్పారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఎల్‌సి మాటల గారడీ రామచంద్రపురం నియోజకవర్గంలో సాగినట్టు మండపేట నియోజకవర్గంలో సాగదన్నారు. పట్టణంలోని టిడ్కో ఇళ్ల విషయంలో ఇదే తంతు జరిగిందన్నారు. బహిరంగ చర్చ అని చెప్పి పోలీసులను ఇంటికి పంపి కదలనీయ లేదన్నారు. గ్రామాల్లో గతంలో తాము చేసిన పనులు, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రద్దు చేసిన పనులపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ చెంతనే వైసిపి ప్రభుత్వం చేసిన పనులతో ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే ప్రజలే నిర్ణయించుకుంటారన్నారు. ప్రయివేటు ఎలక్షన్ విధి విధానాలపై ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి నాయకులు గుండు వీర తాతరాజు, కొవ్వాడ అప్పన్న బాబు, కాళ్ళకూరి శ్రీనివాస్, మల్లిపూడి గణేష్, వి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P.No.170/2022

Between:
Maddala Kishore Kumar,
Yedida Kumari
Maddala Kiran Kumar ...Petitioners
And
Gonthina Veera Venkata Ramana and others ...Respondents
R4. Are Raghava Reddy Son of Subba Rama Reddy, Hindu, Aged 50 Yrs, Owner of AP 39 TJ 1599, D.No.35-14-14, Mangalavarapu Peta, Rajamahendravaram.
...4th Respondent

పై నంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంటు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.19-2-2024** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **S.FATHIMA BATHUL**
13-2-2024 అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
CRL.M.P.No.549/2023

Between:
1.State Bank of India, Stressed Assets Management
2.State Bank of India, SME Branch, Kakinada. ...Petitioners
And
HDFC Bank Ltd and Others ...Respondents
R20. M/s.Hari Priya Traders (Partners: Mr.Manukonda Sathi Reddy and Mrs.Manukonda Padmavathi) Having its Address at D.No.16-11, Main Road, Biccavolu.
R21. M/s.G.R.T.ware House (Partners: Manukonda Padmavathi) and Mr.Manukonda Sathi Reddy) Having its Address at D.No.3-1/3/1, Canal Road, Biccavolu Village & Mandal. ...20 & 21 Respondent

పై నంబరు పిటీషన్‌లో 20, 21 రెస్పాండెంట్లు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.16-2-2024** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **మద్దూరి సాయి భాస్కర్‌శంకర్**
11-2-2024 అడ్వకేట్, రాజమండ్రి.

పాస్ పోర్టు పడిపోయినది

ప్రత్తిపాడు మండల, ప్రత్తిపాడు గ్రామానికి చెందిన పంచదార్ల క్రిష్ణ అనీష్ బాబు సంబంధించిన M5298070number కలిగిన passport రెండురోజుల క్రితం ప్రత్తిపాడు -ధర్మవరం రోడ్డు మార్గం లో పడిపోయింది ఎవరికైనా దొరికినచో 9014715058 అనే నెంబర్ కి ఫోన్ చెయ్యగలరు

పడి పోయినది

పెద్దాపురం మండలం దివిలి గ్రామానికి చెందిన బోనగిరి శ్రీరాములు S/Oనూకరాజు తెలియ జేయునది ఏమనగా నాకు సంబంధించిన పార్మాసిస్ట్ కౌన్సిల్ పాస్ పుస్తకం ది:3-2-2024 న జిరాక్స్ నిమిత్తం తీసుకుని పెద్దాపురం మెయిన్ రోడ్లో వెళుతుండగా పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.
ఇట్లు.
బోనగిరి శ్రీరాములు S/O నూకరాజు
దివిలి,పెద్దాపురం మండలం.
సెల్ నెం.9652 267361

దస్తావేజులు పోయినవి

ది 12-02-2024న తిపర్తి శ్రీనివాస్ తండ్రి త్రిమూర్తులు ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి పంచాయతీ గ్రామ వాసిని. నేను నా దస్తావేజ్ నెం.277/83 గల సర్వే నెంబర్.92 గల దస్తావేజ్ ను జీరాక్స్ తీయు నిమిత్తం, ఇంటి నుండి బైక్ పై ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఒరిజినల్ దస్తావేజ్ పడిపోయినది. వెంటనే నా దస్తావేజ్ కోసం వేతకగా దొరకలేదు. నా దస్తావేజ్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.
ఇట్లు.
తిపర్తి శ్రీనివాస్, తండ్రి త్రిమూర్తులు,
ఐ.పోలవరం మండలం, టి.కొత్తపల్లి గ్రామం,
డా.బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.8897768603.

మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 74/2023 ఓ.యస్. నెం. 148/2009
మధ్యలో
పఠాన్ అల్లావుద్దీన్ ఖాన్ మరి యిద్దరు ... పిటీషనర్లు / వాదులు
ఎదిరి
(R.24) వాసిరెడ్డి ఏసుదాస్, S/o వెంకట్రాయుడు, హిందూ, బిజినెస్, డోర్ నెం. 70-4-18, రమణయ్య స్ట్రీట్, కాకినాడ టౌన్ అండ్ మండలం, & DMC East Godavari Dist. ... రెస్పాండెంట్లు

పై నెంబరు వ్యాజ్యములో మిమ్ము ప్రతివాదులుగా చేర్చుటకు గాను వేసిన పై పిటీషన్ నందు శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసు హాజరు నిమిత్తం ది. 14-2-2024నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాతేది ది.14-2-2024 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై సంజాయిషీ తెలుపుకొన వలెను. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(ఆదేశానుసారంగా)
ఇట్లు
బూదరాజు శశికిరణ్,
న్యాయవాది,
కొత్తపేట, చీరాల- 523151.
బాపట్లజిల్లా, ఎ.పి.,
సెల్ : 92474 66776.

బెస్ట్ బౌలర్ అవార్డు అందుకుంటున్న రామకృష్ణ

క్రికెట్‌లో లైన్‌మేన్ రామకృష్ణ ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

ఎపి స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి విద్యుత్ సిబ్బంది క్రికెట్ టోర్నమెంట్‌లో రాజమండ్రి సర్కిల్ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించింది. టోర్నమెంట్లో మండలంలోని చెముడులంక నివాసి కడియం మండలం దుళ్ల లైన్‌మేన్ అడబాల రామకృష్ణ బౌలింగ్‌లో ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచి బెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. డిఇ దాట్ల శ్రీధర్ వర్మ, ఎడిఇ సన్యాసిరావు, వైస్ కెప్టెన్ వాసు, తోటి ప్లేయర్స్ ప్రోత్సాహం వల్ల ఈ విజయం సాధ్యమైందని రామకృష్ణ అన్నారు.

ఫుడ్ పాయిజన్‌పై దర్యాప్తు చేయాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై సమగ్ర దర్యాప్తు చేయాలని, విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రిన్సిపల్ ఎన్‌వి.నాగేశ్వరరావును సస్పెండ్ చేయాలని పిడిఎస్‌టియు నాయకులు బి.సిద్ధూ డిమాండ్ చేశారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను సోమవారం వారు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం పెట్టిన చికెన్ బిర్యానీ కలుషితమయిందని, ఆ రాత్రి 52 మంది విరోచనాలు, వాంతులుతో అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.భీమా శంకర్, చింతా రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : PEDDAPURAM
I.P. 03/2024

Between:
GIDIYALA SURIBABU . . . Petitioner
Vs.
1. SUNKARA ARJUNARAO
2. THOTA SUBBARAO . . . Respondents

PUBLICATION FILED BY THE PETITIONERS

IT IS to be informed to the Public at Large that the petitioner herein filed the above referred Inslovency Petition against 1st respondent i.r., "Sunkara Arjunarao, referred insolvency petition against 1st respondent I.e., S/o.Ramulu, aged 60 years, Business, Apparaopeta, D.No.3-185, Apparaopeta, Katravulapalli village, Jaggampeta mandal "to declare him as Insolvent and also to cancel the registered Sale deed dated 17-04-2023 bearing Document No.1786/2023 of S.R.O., Jaggampeta executed by 1 respondent infavour of 2nd respondent Thota Subbarao, S/o.Venkatarao, aged 52years, Business, D.No.3-155/2, Ramalayam street, Katravulapalli, Jaggampeta Mandal'.

The above referred Insolvency Petition stands posted to 22-02-2024 for the appearance of respondents. Hence those who are having objections on the above reliefs, have to at 10-30 A.M. on appear before Hon'ble SENIOR CIVIL JUDGE'S COURT, PEDDAPURAM 22-02-2024 to submit their objections.

DARA SRINIVAS,
Advocate, Jaggampeta.
Mobile No.9848222455

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : PEDDAPURAM
I.P.05/2023

Between:
1.BONDA RAMAMURTHY,
2.BONDA KASI VISWESWARARAO . . . Petitioners
Vs.
1. RAYI SATYA DURGA PRASAD,
2. REDDY NOOKARAJU,
3. ALLADA SRI JYOTHI . . . Respondents

PUBLICATION FILED BY THE PETITIONERS

IT IS to be informed to the Public at Large that the petitioner herein filed the above referred insolvency petition against 1st respondent i.e., Rayi Satya Durga Prasad, S/o.Surya Prakasarab, aged 47years, Business, D.No.10-234, Padmanabha Nagar, Jaggampeta, Jaggampeta Mandal, Peddapuram Junior Civil Judge Limits to declare him as Insolvent and also to cancel the registered Sale deed dated 08-06-2023 bearing Document No.2743/2023 of S.R.O., Jaggampeta executed by 1st respondent infavour of 2nd and 3rd respondents "Reddy Nookaraju, S/o.Anjaneyulu, aged 30years, Business, D.No.3-152 Kandregula, Jaggampeta Mandal and Allada Sri Jyothi, W/o.Rambabu, aged 28years, House wife, D.No.9-51, Uppada village, Kothapalli mandal.

The above referred Insolvency Petition stands posted to 22-02-2024 for the appearance of respondents. Hence those who are having objections on the above reliefs, have to at 10-30 A.M. on appear before Hon'ble SENIOR CIVIL JUDGE'S COURT, PEDDAPURAM 22-02-2024 to submit their objections.

DARA SRINIVAS,
Advocate, Jaggampeta.
Mobile No.9848222455

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: PEDDAPURAM
I.P. 04/2024

Between:
SUNKARA RAMBABU ...Petitioner
Vs.
1. VENGALADASU MANGATAYARU,
2. VENGALADASU SURYAVEERAKUMAR,
3. KAVADAM SOUNDARYA. ...Respondents

PUBLICATION FILED BY THE PETITIONER

IT IS to be informed to the Public at Large that the petitioner herein filed the above referred insolvency petition against 1 respondent i.e., "Vengaladasu Mangatayaru, D.No.2-148, Talluru village in W/o.Gangaraju, aged 67years, House wife Gandepalli mandal" to declare her as Insolvent and also to cancel the registered Sale deed dated 07-09-2023(Document No.4126/2023 of S.R.O., Jaggampeta executed by 1st and 2nd respondent. i.e., "Vengaladasu Surya Veera Kumar, S/o.Gangaraju, aged 38years, Business, D.No.2-148, Talluru village in Gandepalli Mandal" Infavour of 3d respondent Kavadam Soundarya, W/o.Markonda Sandeepkumar, aged 30years, House wife, D.No.7- The above referred 792, Sriram Nagar, Jaggampeta village, Jaggampeta mandal." Insolvency Petition stands posted to 22-02-2024 for the appearance of respondents. appear before Hence those who are having objections on the above reliefs, have to Hon'ble SENIOR CIVIL JUDGE'S COURT, PEDDAPURAM at 10-30 A.M. on 22-02-2024 to submit their objections.

DARA SRINIVAS,
Advocate, Jaggampeta.
Mobile No.9848222455